# పట్టభద్రులు సమాజాభివృద్ధికి ఉపయోగపడాలి




పట్టభద్రులతో జేఎన్టీయూ రిజిస్ట్రార్ తులసి రామదాసు తదితరులు

**కేపీహెచ్‌బీ కాలనీ, న్యూస్‌లైన్ :** ఇంజనీరింగ్ రంగంలో వస్తున్న విప్లవాత్మక మార్పులను ఆకళింపు చేసుకుని రాణించాలని జేఎన్టీయూ రిజిస్ట్రార్ తులసి రామదాసు సూచించారు. బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు ఇనిస్టిట్యూట్ ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. అందులో భాగంగా ఎంబీఏ, ఎంసీఏ, బీటెక్, ఎంటెక్ పట్టభద్రులకు పట్టాలను ప్రదానం చేశారు. ముఖ్య అతిథిగా ఆయన మాట్లాడుతూ పట్టభద్రులు తమ మేధస్సును సమాజాభివృద్ధికి దోహదపడే విధంగా తమ భవిష్యత్ కార్యాచరణను రూపొందించుకోవాలని ఉద్బోధించారు. ఆయా రంగాల్లో ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకుని వృత్తిపరంగా ఉన్నత స్థాయికి చేరడానికి కృషి చేయాలన్నారు. పట్టభద్రులకు ప్రస్తుతం ఉపాధి మార్గాలు విస్తృతంగా ఉన్నాయని, వాటిని వినియోగించాల్సిన బాధ్యత వారిపైనే ఉందని అన్నారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు జి.గంగరాజు, ఉపాధ్యక్షుడు కుటుంబరావు, డైరెక్టర్ పీఎస్‌రాజు, ప్రిన్సిపాల్ జంధ్యాల మూర్తి తదితరులు పాల్గొన్నారు.

---






విద్యార్థులకు పట్టాలు అందజేస్తున్న తులసీరాందాస్, పట్టాలు తీసుకున్న విద్యార్థులు

## సాంకేతిక మార్పులను
# యువత అందిపుచ్చుకోవాలి

### జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ తులసీరాందాస్

నిజాంపేట, జులై 14 (న్యూస్ టుడే): యువ పట్టభద్రులు తమ నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుని సమాజాభివృద్ధికి దోహదపడాలని జేఎన్‌టీయూ రిజిస్ట్రార్ డాక్టర్ జి.తులసీరాందాస్ పేర్కొన్నారు. బాచుపల్లిలోని గోకరాజు రంగరాజు ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్, సాంకేతిక విశ్వవిద్యాలయంలో 'గ్రాడ్యుయేషన్ డే' బుధవారం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ఈ ఏడాది బీటెక్, ఎంటెక్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సులు పూర్తిచేసిన పట్టభద్రులకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా రాందాస్ మాట్లాడుతూ ప్రస్తుతం పట్టభద్రులకు ఉపాధి అవకాశాలు పుష్కలంగా ఉన్నాయని చెప్పారు. ఆయా రంగాల్లో వస్తున్న సాంకేతిక మార్పులను యువత ఆకలింపు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గోకరాజు విద్యాసంస్థల అధ్యక్షుడు డాక్టర్ జి.గంగరాజు, ఉపాధ్యక్షుడు డాక్టర్ వి.వి.కుటుంబరావు, డైరెక్టర్ ప్రొఫెసర్ పి.ఎస్.రాజు, ప్రిన్సిపల్ జంధ్యాల నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.